విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట   మంగళవారం 14 జనవరి 2025   పేజీలు : 4   వెల : 2.00


## వేములవాడలో రూ.35 కోట్లతో అన్నదానం సత్రం నిర్మాణం






**మన వార్త** వేములవాడ రాజన్నను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ లు అది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకున్నారు.వారికి ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. అందరికీ భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సీజన్ లో కూడా మంచి పుష్కలమైన వర్షాలు పడి ఆయుఆరోగ్యాలతో పాడి పంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో తెలంగాణ సమాజం బాగుండాలని రాజన్న స్వామిని మొక్కుకున్న.. రైతంగా బాగుంటేనే అందరూ బాగుంటారు.. దక్షిణ కాశీ వేములవాడ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే పలు కార్యక్రమాలను ప్రారంభించారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇక, విప్ ఆది శ్రీనివాస్ తో పాటు ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం నిత్య అన్నదాన సత్రం ఏర్పాటు చేయడం అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మా విజ్ఞప్తి మేరకు అన్నదాన సత్రం నిర్మాణానికి 35 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి మంజూరు చేస్తూ జీవో కూడా విడుదల చేశారని చెప్పారు. 35 కోట్లతో అన్నదాన సత్రం భవన నిర్మాణానికి టెండర్ ప్రక్రియ కొనసాగుతుంది. అన్నదాన సత్రం నిరంతరం జరగడానికి ట్రస్ట్ లో ఇప్పటికే 20 కోట్ల రూపాయలు ఉన్నాయి.. దానిని వంద కోట్లు చేసే బాధ్యత జిల్లా ప్రజా ప్రతినిధులది ఈ ప్రాంత ప్రజలది అన్నారు. అలాగే, మా కుటుంబం తరపున 40 లక్షల రూపాయలను ఆ రాజన్న స్వామి వారి నిత్యాన్నదాన సత్రంకు విరాళం ఇస్తున్నామని మంత్రి పొన్నం చెప్పారు. అలాగే, రాజరాజశ్వర స్వామి భక్తులుగా డోనర్స్ ఉంటే విరాళాలు ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. దేవస్థానం పేరు మీద బ్యాంక్ అకౌంట్ లో రశీదులు తీసుకొని విరాళాలు ఇవ్వండి అన్నారు. లేదంటే, స్థానిక ఎమ్మెల్యేలు, ఈవోనీ కలిసి విరాళాలు ఇవ్వొచ్చు అని తెలిపారు. ఆ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదంతో నిత్యాన్నదాన సత్రం విజయవంతం కావాలన్నారు. అందరు సహకరించండి.. వేములవాడ రాజన్న అన్నదాన ట్రస్ట్ కి సంబంధించి విరాళాలు ఏవి ఇచ్చిన సరే.. రైతులు బియ్యం, కూరగాయలు కూడా ఇవ్వొచ్చు అని ఆయన తెలిపారు. అన్ని పార్టీల వాళ్లు ఎవరెవరు ఆర్థికంగా ఉన్న ఆ దేవాలయానికి వెచ్చిస్తే సంతోషంగా మేము ఇద్దరం కలిసి హైదరాబాద్ లో డోనర్స్ ను కలుస్తాం.. వేములవాడ దర్శనంలో కోడె టికెట్, అభిషేకం టికెట్ తీసుకొని దర్శనం చేసుకున్నాం.. తిరుపతి లాగ అందరికీ టికెట్ తీసుకుని ప్రత్యేక దర్శనం చేసుకోవచ్చు అన్నారు. శ్రీశైలంలో ఉన్నట్లే మ్యూజికల్ ఫౌంటెన్ వేములవాడలో లార్డ్ శివ ఉండేలా చేస్తున్నామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.







## లాస్ ఏంజెల్స్‌లో కొత్త ప్రాంతాలకు మంటలు వ్యాప్తి



**మన వార్త** అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో మంటలు అదుపులోకి రావడం లేదు.వేగంగా వీస్తున్న గాలులతో మంటలు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. దీంతో వేలాది ఇండ్లు కాలి బూడిదవుతున్నాయి. లక్షల కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవిస్తున్నది. ప్రాణనష్టం సైతం పెరుగుతున్నది. శనివారం రాత్రికి మృతుల సంఖ్య 16కు పెరిగినట్టు అధికారులు తెలిపారు.పాలిసేడ్స్, ఏటన్, కెన్నెత్, హర్ట్‌లో దాదాపు 62 చదరపు మైళ్ల మేర మంటలు వ్యాపించాయి. మంటలను ఆర్పేందుకు కాలిఫోర్నియాతో పాటు అమెరికాలోని తొమ్మిది నగరాలు, మెక్సికోకు చెందిన అగ్నిమాపక బృందాలు పని చేస్తున్నాయి. కాగా, లాస్ ఏంజెల్స్‌లో నివసించే హాలీవుడ్ నటులు వారికి కేటాయించిన నీటి కంటే ఎక్కువ వినియోగించుకున్నారని, దీంతో ఇప్పుడు మంటలు ఆర్పేందుకు నీటి కొరత ఏర్పడిందని మర్శలు వ్యక్తమవుతున్నాయి.కార్చిచ్చు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. ప్రస్తుతం పాలిసేడ్స్ అగ్ని బ్రెంట్‌వుడ్ వైపు మళ్లింది. ఈ ప్రాంతంలో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌తో పాటు పలువురు క్రీడాకారులు, నటీనటుల ఇండ్లు ఉన్నాయి. దీంతో ఉపాధ్యక్షురాలి హెూదాలో చేయాల్సిన తన చివరి విదేశీ పర్యటనను కమలా హారిస్ రద్దు చేసుకున్నారు. మరోవైపు అమెరికాలోని టెక్సాస్, ఓక్లహెూమా, మరికొన్ని రాష్ట్రాలను మంచు తుఫాను అతలాకుతలం చేస్తున్నది.

## రాబోయే 5 రోజులు జాగ్రత్త
## వాతావరణశాఖ కీలక అలర్ట్




**మన వార్త** తెలుగు రాష్ట్రాల్లో పంజా విసురుతున్న చలి.. సంక్రాంతి పండగ వేళ మరింత పుంజుకుంది. ఈ నేపథ్యంలో వాతావరణశాఖ కీలక అలర్ట్ జారీ చేసింది. తెలంగాణాలో ఉష్ణోగ్రతలు బాగా పడిపోయాయి.మరో 5 రోజుల పాటు ఇదే స్థాయిలో చలి తీవ్రత ఉటుందని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో రికార్డుల స్థాయిలో సింగిల్ డిజిట్‌కే ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయని హెచ్చరించింది. చిన్న పిల్లలు, వృద్ధులు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించింది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


### పండగ పూట అత్యాశకు పోతే అకౌంట్ ఖాళీ అవుతది
## జాగ్రత్త సైబర్ క్రైమ్ పోలీసుల సూచన




**మన వార్త** సంక్రాంతి పండగను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. పండగ వేళ ఆఫర్ల పేరిట సైబర్ కేటుగాళ్ల కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు.ఉచిత రీ ఛార్జులు, గిఫ్ట్?లు అంటూ ఆశ చూపి బురిడి కొట్టిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలకు సైబర్ క్రైమ్ పోలీసులు కీలక సూచనలు చేశారు. సంక్రాంతి బంపర్ ఆఫర్ల మాయలో పడొద్దని.. ఉచిత రీచార్జ్ అని వచ్చే మెసేజ్‌లను నమ్మొద్దని సూచించారు. లింక్ మరో 10 మందికి షేర్ చేస్తే ఫ్రీ రీచార్జ్ వస్తుందన్నది ఫేక్ అని.. పండుగ సీజన్‌ను క్యాష్ చేసుకుని సైబర్ నేరగాళ్లు బంపర్ ఆఫర్ అని ఊరించే ప్రకటనలు చేస్తే ఆశపడి ఆ లింక్ క్లిక్ చేయొద్దన్నారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కితే అకౌంట్ ఖాళీ అవుతోందని చెప్పారు. సైబర్ నేరగాళ్లు పంపిన లింక్ క్లిక్ చేస్తే ఫ్రీ రీఛార్జ్ రాదని.. మీ ఫోన్?లో మాల్వేర్ ఇన్ స్టాల్ అవుతోందని తెలిపారు. అత్యాశ పోయి సైబర్ మోసాలకు గురి అయ్యి పండుగ పూట బాధ పడొద్దని సూచించారు. గుర్తు తెలియని నెంబర్ల నుండి వచ్చే మేసేజులు, ఫోన్ల విషయంలో క్షణమాగి ఆలోచించి ఆ తర్వాత స్పందించడని చెప్పారు. ప్రస్తుతం పెరిగిపోయిన డిజిటల్ మోసాలపై ఆందోళన చెందకుండా, అప్రమత్తంగా ఉండండిన సూచించారు. గుర్తు తెలియని అనుమానిత నెంబర్ల నుండి ఫోన్లు, మేసేజులు వచ్చిన, సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 నంబరుకు కాల్ చేయండని సూచించారు. లేదంటే సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని చెప్పారు.

## కార్పొరేషన్ వద్దు పల్లె ప్రాంతాలే ముద్దు పోరాట కమిటీ కన్వీనర్ కునుసోత్ ధర్మ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 13 (మన వార్త ప్రతినిధి0** కార్పొరేషన్ ఏడు పంచాయితీల పోరాట కమిటీ పోస్టరు విడుదల చేసి మాట్లాడుతున్న పోరాట కమిటీ కన్వీనర్ కున్సోత్ ధర్మ గారు కార్పొరేషన్ వల్ల ఏడు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులు రద్దయితాయని వ్యవసాయ కూలీలకు కూలి దొరక ఇప్పటికే వలసలు పోవాల్సిన పరిస్థితి ఏర్పడదని ఈ కార్పొరేషన్ వల్ల ఇంకా వ్యవసాయ కూలీల పరిస్థితి దయనీయంగా మారుతుందని అలాగే చిన్న సన్న కారు రైతులు కు రావలసిన సబ్సిడీలు రద్దయితాయని ఇప్పుడు పంచాయతీలు విధించే ఇంటి పన్నులే పది రెట్లు పెరుగుతున్నాయని చెత్త పన్ను నీటి పన్ను నిర్వహణ పన్ను ఇలా అనేక రకాల రకాల పనులు విధిస్తారని పనులతో కాణాలు పూలతోకాణాలు కూరగాయలు దుకాణాలు వారికి ఇంకా అనేక చిరు వ్యాపారులకు కార్పొరేషన్ పనులు విధిస్తారని. కార్పొరేషన్ అయిన తర్వాత గంజాయి డ్రగ్స్ మద్యం లాంటి పదార్థాలు పెరిగి యువత చెడిపోతుందని దొంగతనాలు దోపిడీలు నేరాలు పెరిగి విష సంస్కృతి పెరిగిపోతుంది. చెడు వ్యసనాలతో యువత నిర్వీర్యం అయ్యే అవకాశం ఉందని అని ఆయన అన్నారు ఏడు గ్రామ పంచాయతీల నూతన పోరాట కమిటీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య గారి సమక్షంలో ఏర్పాటు అయింది పంచాయతీల కార్పొరేషన్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ గా కున్సోత్ ధర్మ గారు. కో కన్వీనర్ గా వీర్ల రమేష్. కమిటీ సభ్యులుగా బానోత్ రామనాథం నరసింహ సాగర్, తుంపర్ రాములు, నిమ్మలగూడెం ,బానోత్ కోటేష్ లక్ష్మీదేవి పల్లి, కనుమల్ల రాఘవులు బండి సంజీవరావు నిమ్మలగూడెం, మూడు శోభన్ కోమటిపల్లి, నర్రా శివరామకృష్ణ బచ్చలకూర శ్రీనివాసరావు నల్లగొపు పుల్లయ్య గండమాల భాస్కర్ సిరిగిరి మురళి ఎల్లబోయిన బాబు బాలు వెంకటేశ్వర్లు గుగులోత్ జగన్ మద్దెల శ్రీలక్ష్మి శ్రీధర్ రాజు మద్దెల ప్రసాద్ కిషన్ ఎస్ కే బాబా కాసు శ్రీనివాస్ రెడ్డి ఎస్ కే బోలే షావలి ఆకునూరి పద్మ ఆది ఉమారాణి తుల్లూరి పుష్పావతి సాదినేని రమాదేవి బాలు భద్రమ్మ సట్టు శైలజ కొప్పుల సత్యవతి. చెన్నబోయిన అరుణ. వీర్ల ముత్తయ్య. తదితరులు తో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చేయుత




**గజ్వేల్ జనవరి 14(మన వార్త ప్రతినిధి జీ మురళి)** లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జన్మదినం సందర్భంగా సోమవారం గజ్వేల్ ప్రభుత్వ హాస్పిటల్ వద్ద అల్పాహారంతో పాటు కేక్ కటింగ్ చేసి హాస్పటల్లో పేషెంట్లకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు అనంతరం బంగ్లా వెంకటాపూర్ గ్రామానికి చెందిన నాగమణి అనారోగ్యంతో మృతి చెందడంతొ వారి భర్త మతిస్థిమితం కోల్పోయి అనాధలైన ముగ్గురు పిల్లల పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్న వారి కుటుంబ పరిస్థితి చూచి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చి 50 కిలోల బియ్యాన్ని వెయ్యి రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు లయన్ మల్లేశం గౌడ్, సెక్రటరీ లయన్ అజయ్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ లయన్ దొంతుల సత్యనారాయణ, డిస్టిక్ క్యాబినెట్ అడిషనల్ సెక్రెటరీ లయన్ పరమేశ్వర చారి, జోన్ చైర్మన్ లయన్ నేతి శ్రీనివాస్ గుప్తా లయన్, రాము, నర్సింలు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన

**– రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల...**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 13 ( మన వార్త ప్రతినిధి)** తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలి నిలిరాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి తోపాటు కాంగ్రెస్ నాయకులు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఖమ్మంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పొంగులేటి కి బొకే ఇచ్చిన కొత్వాల బోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపి, ఆయన నిండునూరేళ్ళు,ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, ఉండేటి శాంతివర్ధన్, ఉండేటి ధనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆరే తెలంగాణ జర్నలిస్టుల మరియు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**కమలాపూర్ జనవరి 13 ( మనవార్త ప్రతినిధి కళ్యాణ్)**హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని దేశరాజు పల్లి గ్రామంలో ఆరె తెలంగాణ జర్నలిస్టుల%ు% వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కోలే దామోదర్ రావు ముగ్గుల పోటీ నిర్వహించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో పండుగలు సాంప్రదాయాలు కనుమరుగవుతున్న నేపథ్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొని ముగ్గులు వేయడం ఆనందించదగిన విషయమని అన్నారు అనంతరం మౌటం కుమారస్వామి మాట్లాడుతూ మహిళల్లో ఉండే సృజనాత్మక శక్తిని బయటికి తీసే కార్యక్రమమే ముగ్గుల పోటీ అని ఆకాశంలో ఉన్న చుక్కల్ని దగ్గర చేయడానికి ఆ దేవుడికి కూడా సాధ్యపడలేదని అలాంటిది మహిళలు నేలపై చుక్కల్ని వేసి అందమైన ముగ్గులు వేయడం అనేది వారికే సాధ్యమని అన్నారు మహిళలు వంటింటికి పరిమితం కాదని ప్రస్తుత రోజుల్లో ప్రపంచాన్ని ఏలే స్థాయికి ఎదిగారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కోఆర్డినేటర్ తౌటం రవీందర్, మండల మాజీ అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్ వాసాల శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరి లక్ష్మణరావును పరామర్శించిన తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 13 (మన వార్తా ప్రతినిధి)** విద్యానగర్ కాలనీ పంచాయతీ లో నివాసముంటున్న విలేఖరి శనిగపు లక్ష్మణరావు తన కుమారుడి ఆత్మహత్య నేపథ్యంలో కుటుంబమంతా చాలా మనస్థాపంతో కుంగి పోతున్న తరుణంలో ఈరోజు అట్టి కుటుంబాన్ని సందర్శించి తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొప్పుల రమేష్ ప ఓదార్చడం జరిగింది ఈ సందర్భంగా శనిగపూ లక్ష్మణరావు మాట్లాడుతూ నా కుమారుడు రామ్ పవర్ మరణానికి బలమైన కారణం నలంద కాలేజీ యాజమాన్యం అని మరియు నా కుమారుడిని దళితుడు అనే కులవివక్షతోనే స్టార్ బ్యాచ్ నుంచి తప్పించి అనేక కఠినమైన మాటలతో దూషించడం కాలేజీ లెక్చరర్స్ గుండెల మీద దాడి చేయడంతో మనస్థాపం చెందారని తరగతి గదిలో అమ్మాయిలు అబ్బాయిల మధ్య ఒకే ఒక్కడిని కూర్చోబెట్టి అవమానించారని తెలియజేస్తూ నాకు న్యాయం జరిగే వరకూ మీ తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ అండగా ఉండాలని ప్రాదేయపడినారు.

## పెట్రోలియం సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశం లో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 13 ( మన వార్తా ప్రతినిధి)** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సమావేశంలో పాల్గొన్నారు.సంఘం ఛైర్మన్ తట్కరే సునీల్ దత్తాత్రేయ్ అధ్యక్షతన ముంబాయి కొలాబాలోని తాజ్ హెూటల్ కన్వెన్షన్ హాలులో సోమవారం ఉదయం జరిగిన సమావేశంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా అధికారులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించారు.చమురు శుద్ధి కర్మాగారాలలో నెలకొన్న సౌకర్యాలు,మరిన్ని మౌలిక సదుపాయాల కల్పనకు తీసుకోవలసిన చర్యలు,మూడేళ్లుగా వాటి పనితీరు గురించి ఈ సందర్భంగా స్థాయి సంఘం సమీక్షించింది.పెట్రోల్, డీజిల్,వాటి సంబంధిత ఉత్పత్తులు,వంట గ్యాస్ ధరలు, రవాణా, మార్కెటింగ్,ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన ముందస్తు జాగ్రత్తలు,చర్యలు,వినియోగదారుల అవసరాలు,మరిన్ని మెరుగైన సేవల్ని అందుబాటులోకి తెచ్చే అవకాశాలు తదితర అంశాలపై ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు చర్చించారు.ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులతో పాటు పెట్రోలియం ,సహజ వాయువు శాఖ, హెచ్పీసీఎల్,బీపీసీఎల్,ఐఓసీఎల్, ఓఎన్జీసీ అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుండే పాత పంటల జాతర



**జహీరాబాద్, జనవరి 13 (మన వార్తా):** ఈ నెల 14 వ తేది మంగళవారం నుండి ఫిబ్రవరి 11 వ తేది మంగళవారం వరకు పాత పంటల జాతర నిర్వహిస్తున్నట్లు డిడిఎస్ కార్యాలయం పస్థాపూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధక్కన్ డెవలప్మెంట్ సొసైటీ కార్యనిర్వాహక దర్శకురాలు దివ్య వెలుగురి మాట్లడుతూ తెలిపారు. ముందుగా సంక్రాంతి పండుగ సందర్భంగా భోగి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. మొదటి రోజు న్యాల్కల్ మండలం వడ్డీ గ్రామంలో ప్రారంభమయ్యే పాత పంటల జాతర చివరి రోజు మాచ్నూర్ పచ్చసాలే లో జాతర ముగింపు ఉంటుందన్నారు. జాతర ప్రారంభోత్సవంలో ఐసిఏఆర్ అటారి 10 జోన్ డైరెక్టర్ డాక్టర్ షేఖ్ ఎన్ మీరా, జహీరాబాద్ ఎంపి సురేశ్ శెట్కర్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న ఈ పాత పంటల జాతర 26 గ్రామాల్లో జరుగనున్నదని అన్నారు. ప్రాంతీయ పాత పంటలు, ఆడవాళ్ళ తెలివి-జ్ఞానం మరియు వ్యవసాయం-తిండి, సంస్కృతికి ముఖ్యమైన స్థానం ఉందన్నారు. పాత పంటలను విస్మరించడం వలన పోషకాహార లోపాలతో అనారోగ్యాల పాలవుతున్నామని దివ్య ఆవేదన వ్యక్తం చేశారు. డిడిఎస్ మహిళా సంఘాల రైతులు వారసత్వంగా ఉన్న పంటలు ఆహారం, వ్యవసాయ పద్ధతులు వీటితో ముడిపడి ఉన్న సంస్కృతికి ఉన్న విలువను వైభోగంగా చాటుతారని వివరించారు. పాత పంటల జాతర నిర్వాహకుల ఆశయానికి ప్రోత్సాహం అందించే దిశగా ప్రజలు అత్యధిక సంఖ్యలో జాతరలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో సహాయ దర్శకులు ఏ గిరిధర్ బాబు, సంస్థ ప్రతినిధి ఎర్రోళ్ల మాణిక్యం, సీనియర్ సభ్యులు సుంచు నర్సింలు, కేవికే ప్రభాకర్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు పెన్నిధి

**–కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు: గోపగోని బస్వయ్య గౌడ్...**



**శంకరపట్నం:జనవరి13(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** సీఎం సహాయనిధి పేదలకు పెన్నిదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ అన్నారు. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో సోమవారం స్థానిక కార్యకర్తలతో కలిసి లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నేరెళ్ల సంతోష్, ఉపాధ్యక్షులు కల్లూరి సంతోష్, ప్రధాన కార్యదర్శి అన్నాడి తిరుపతిరెడ్డి, బీసీ సెల్ ప్రెసిడెంట్ రేగుల తిరుపతి, సీనియర్ నాయకులు కుంట తిరుపతిరెడ్డి,చీకట్ల కుమారస్వామి, పెంట సాంబయ్య,మోరే పోచయ్య, నాయకులు రాయిని రమేష్,గాజుల మహేష్,మనోచారి,మోరె సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన కబ్బడి టోర్నమెంట్



**జనవరి 13 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి మండల పరిధిలో కుర్మిద్ద గ్రామంలో నిర్వాహకులు యువకుల ఆద్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టోర్నమెంట్ దాతలు మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల %ు%పట్టణ అధ్యక్షులు బీస బాలరాజు, బీజేపీ గ్రామ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, గ్రామ ఉప మాజీ సర్పంచ్ విజయ భాస్కర్,గ్రామ మాజీ సర్పంచ్ శేఖర్, మాజీ సర్పంచ్ రవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుమూరి కృష్ణయ్య గౌడు లు పాల్గొని సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన గ్రామం క్రీడలకు పెట్టింది పేరు అని ఎన్నో సంవత్సరాలు గా ప్రతి సంక్రాంతి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం గ్రామానికి ఎంతో గర్వకారణం అని తమ వంతు సహకారం క్రీడాకారులకు ఎప్పుడు ఉంటుంది అని తెలిపారు. గెలుపు ఓటముల ను సమానంగా స్వీకరించాలని అదే విధంగా ఈరోజు ఓటమి రేపటి గెలుపు పూల బాట అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,గ్రామ యువకులు తదితరులు ఉన్నారు.

# మోతిమాత ను దర్శించుకున్న సిద్ధం ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్, జనవరి 13 (మన వార్తా):** జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ సిద్దం ఉజ్వల్ రెడ్డి మోతిమాతా ను దర్శించుకున్నారు. జహీరాబాద్ నియోజకవర్గం ఉప్పర్ పల్లి తండా శ్రీ మరిగమ్మ మోతిమాత అమ్మ జాతర సందర్భంగా మోతిమాతా అమ్మ వారికి ఉజ్వల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, సిడిసి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ లు, మాజీ యంపిపిలు, మొగడం పల్లీ మాజి కో ఆప్షన్ మెంబర్, మాజీ జెడ్పీటీసీ లు, మాజీ యంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, యూత్ కాంగ్రెస్ మరియు యన్ యస్ యూఐ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ రైస్ పట్టివేత



**గంభీరావుపేట జనవరి 13 మన వార్త (ప్రతినిధి )** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామ శివారులో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి మరియు సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా కొత్తపల్లి గ్రామానికి చెందిన మురికి శ్రీనివాస్ మరియు రాజుపేట గ్రామానికి చెందిన డీటి స్వామిలు 100 కిలోల పిడిఎస్ రైసు అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడ్డారని 100 కిలోల పిడిఎస్ రేసును రవాణా చేస్తున్న స్కూటీని సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనదని గంభీరావుపేట ఏ ఎస్ ఐ కే శ్రీనివాస్ రెడ్డి తెలిపినారు.

# ముగ్గుల పోటీని విజయవంతం చేయండి




**కమలాపూర్ జనవరి 13(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)** కమలాపూర్ మండల కేంద్రం లోని పనగట్ల ప్రాంతం లో స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 14 వ తేదీ సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు స్టార్ యూత్ అధ్యక్షులు కొంతం క్రాంతి కుమార్ తెలిపారు. మహిళలోని ప్రతిభను వెలికి తీసి, సంక్రాంతి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకునేందుకే ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో విద్యార్థినిలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ హాజరవుతున్నట్లు తెలిపారు.

# జాతరలో మాజీ మంత్రి హరీష్ రావు



**జహీరాబాద్, జనవరి 13 (మన వార్తా):** సంగారెడ్డి జిల్లా మొగుడం పల్లి మండల పరిధి ఉప్పర్ పల్లి తండా లో జరుగుతున్న మోతిమతా జాతర ఉత్సవాల్లో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. మోతిమాతా మందిరంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే ప్రభాకర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరీష్ రావుతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తట్టు నారాయణ, నామా రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు



**హనుమకొండ జిల్లా (మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)** జనవరి13: కలెక్టర్ పి . ప్రావీణ్య జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరు సంక్రాంతి పండుగను సుఖసంతోషాలతో, ఆనందోత్సావాలతో జరుపుకోవాలని కలెక్టర్ తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రజలందరికి భోగభాగ్యాలు అందించాలని నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆనందోత్సావాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## అన్నదాన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన "కోనేరు"



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 13( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**సంక్రాంతి పండుగ సందర్భంగా ఈరోజు కొత్తగూడెం పట్టణం బస్టాండ్ సెంటర్ లో అన్నదాన సేవాసమితి మరియు పట్టణ వ్యాపారస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులునాగసీతారాములు,పల్లపోతు వాసు,గూగుల్ కృష్ణరవి గౌడ్,ఎండి. అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో మంద జగన్నాథం సేవలు మరువలేనివి



**జనవరి 13 మన వార్త ప్రతినిధి** ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ తెలంగాణ రాష్ట్రం గొప్ప నాయకుని కోల్పోయింది తెలంగాణ రాష్ట్ర సాధనలో మంద జగన్నాథం సేవలు మరువలేనివని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం గొప్ప నాయకున్ని కోల్పోయిందని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ లోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి ఎన్నికై ఢిల్లీలో చక్రం తిప్పిన ఏకైక దళిత నాయకుడు ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఢిల్లీకి అధికార ప్రతినిధిగా ఎదిగిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరా బాద్ నిమ్స్ హాస్పిటల్ లో ఆదివారం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు దీంతో హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఆయన పార్థివ దేహానికి పూలమాలసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్ బొప్పిడి గోపాల్ డైరెక్టర్లు జోగు వీరయ్య సేవ్య నాయక్ మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ నాయకులు జంగయ్య మంగళపల్లి నరసింహ పాండు నాయక్ శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం నూతన సంవత్సరాది క్యాలెండర్ ఆవిష్కరణ



**గంభీరావుపేట జనవరి 13 మన వార్త( ప్రతినిధి )** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ శాసన సభ్యులు కటుకం మృత్యుంజయం చే ఆవిష్కరణ

తెలంగాణ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం, కాకా అభిమానుల సంఘం 2025 నూతన సంవత్సరాది క్యాలెండర్ను ముఖ్య అతిథులు గా పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం పంతులుతో కలిసి తెలంగాణ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం కాకా అబిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కమలాకర్, గంభీరావుపేట సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కటుకం మృత్యుంజయం మాట్లాడుతూ భోగి మకర సంక్రాంతి 2025 నూతన సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు, షెడ్యూలు తెగల సంక్షేమ సంఘం కాక అభిమానుల సంఘం స్థాపించి దానికి గత తొమ్మిది సంవత్సరాలుగా అధ్యక్షులు గా మేకల కమలాకర్ పనిచేస్తూ ప్రతి సంవత్సరం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కాకా స్ఫూర్తితో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చూపించిన బాటలో దళితుల సంక్షేమం కోసం శాంతియుత బాటలో అందరిని సమీకరించి పోరాటాలు చేసి దళితుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఆశిస్తున్నాను అని అన్నారు ,ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మేకల కమలాకర్ మాట్లాడుతూ ఈ క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమం లో మాజీ ఎంఎల్యే కటుకం మృత్యుంజయం పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు,జిల్లా నాయకులు ఎగదండి స్వామి, నర్మల మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు మల్యాల రాజవీర్ మండల అధ్యక్షులు లక్కం బాబు గన్నె నాగరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏడబోయిన ప్రభాకర్ బరిగేల అభిలాష్ దోసల వికాస్ బాబు తోడెటి సుదర్శన్ బరిగేల నవీన్ దోసల శంకర్ ఏడ బోయిన అనిల్ లక్కం నాంపల్లి తుమ్మల మల్లయ్య బరిగెల మహేష్ పిట్ల శ్రీధర్ శేరిపెల్లి భానుచందర్ మేడిపల్లి కిరణ్ ఎగదండి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పడుతున్న సంక్రాంతి సంబరాలు

**-గజ్వేల్ లో ఘనంగా కైట్ ఫెస్టివల్...**



**గజ్వేల్ జనవరి 13,( మన వార్త ప్రతినిధి జీ మురళి)** సంస్కృతి సాంప్రదాయాలకు సంక్రాంతి సంబురాలు అద్దం పడుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం గజ్వేల్ పట్టణంలో కైట్ ఫెస్టివల్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సంక్రాంతి పర్వదినాలలో చిన్న పెద్ద తేడా లేకుండా గాలిపటాలు ఎగురవేయడం ప్రత్యేకతగా నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సంతోషాల మధ్య గడుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. అయితే మూడు రోజులపాటు కనుమ, భోగి, మకర పండగలు నిర్వహించుకుంటూ ఉండగా కుటుంబ సభ్యులతో కలిసి ఆటపాటలతో సందడి చేసుకోనున్నట్లు చెప్పారు. గోదావరి జిల్లాల్లో కోడిపందాలకు పెట్టింది పేరని, అయితే ఆర్థికంగా నష్టపోతుండడంతో తెలంగాణ ప్రాంతంలో ప్రభుత్వం నిషేధించినట్లు పేర్కొన్నారు. అయితే అత్యంత ప్రమాదమైన చైనా మాంజ వినియోగించి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూం రెడ్డి, ఆయా మండలాల పార్టీ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీనివాస్, కిష్టా గౌడ్, రవీందర్ రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, విజయలక్ష్మి సత్యనారాయణ, మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మథిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు హరినాథ్ గుప్త, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ అంక్షా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు మహిపాల్ రెడ్డి, గుంటుకు శ్రీనివాస్, జహీర్, అగ్గర్, జంగం రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, జగ్గయ్య గారి శేఖర్, సారిక శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, శివులు, అంజా గౌడ్, డప్పు గణేష్ ,బొర్రన బాల్ రాజు గౌడ్,కొత్తపల్లి బాలరాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వేయ్యిల గొంతులు లక్ష డబ్బులు సభను విజయవంతం చేయాలి



**హసనపర్తి జనవరి 13(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**హనుమకొండ జిల్లా హసనపర్తి మండలంలోని అనంతసాగర్ ,ముచ్చర్ల మరియు ,సిద్ధాపూర్ , సుధనపల్లి , జయగిరి, నాగారం గ్రామాలలో ఈ రోజున మహజన నేత మంద కృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోవు వెయ్యిల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈ రోజున గ్రామాలలో మాదిగ డప్పు కళాకారుల నూతన కమిటీలను ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు పుట్ట రవి మాదిగ, సీనియర్ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు రాజారపు బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో కమిటీలను ఎన్నుకోవడం జరిగింది అనంతసాగర్ డప్పు కళామండలి అధ్యక్షులుగా అధ్యక్షులు నాగిళ్ల అశోక్ మాదిగ , నాగిళ్ల యాకూబ్ మాదిగ , ముచ్చర్ల డప్పు కళామండలి అధ్యక్షులుగా సంద్ర కార్తీక్ మాదిగ, ఉపాధ్యక్షులుగా మాట్లాడ సంతోష్ మాదిగ నాగారం అధ్యక్షులుగా బండారి బాబు మాదిగ, ఉపాధ్యక్షులుగా బండారి కిషన్ మాదిగ, సుదనపల్లి గ్రామ అధ్యక్షులుగా మేకల రాజేందర్ మాదిగ ఉపాధ్యక్షులుగా ఆకారపు చిన్న దుర్గయ్య మాదిగ, జయగిరి గ్రామ అధ్యక్షులుగా రేణు కుంట్ల దిలీప్ మాదిగ , రేణు కుంట్ల జెండర్ మాదిగ, సిద్దాపూర్ గ్రామ అధ్యక్షులుగా బొక్క చేరాలు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా, బొక్క చిరంజీవి మాదిగ, నియమించడం జరిగింది ఆయా గ్రామాలలో దండోరా వేసి మాదిగ మాదిగ ఉపకులాలను హైదరాబాదుకు తరలి రావాలని పిలుపునివ్వడం జరిగింది అంతేకాకుండా ఈనెల 20న హనుమకొండలో జరగబోవు సన్నహాక సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాదిగల మహాత్ముడు మందకృష్ణ మాదిగ విచ్చేయుచున్నారు గ్రామాలలోని ప్రతి మాదిగ బిడ్డ డప్పులతో వచ్చి సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ



**గజ్వేల్ జనవరి 13(మన వార్త ప్రతినిధి జీ మురళి)**సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు, ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ మండల అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగులు, దారం, చరక ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా జగ్గయ్య గారి శేఖర్ మాట్లాడుతూ మకర సంక్రాంతి సందర్భంగా చిన్నారులకు పతంగులు అందజేయడం సంతోషంగా ఉందని పతంగులు ఎగరవేయడంలో ఆనందం ఉంటుందని, పతంగి చిన్నారి అయితే దారం చరక తల్లిదండ్రులని దారం చరక ఉంటే పతంగి బాగా ఎగురుతుందని అది ప్రతి ఒక్కరూ గమనించాలని, విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ అలవర్చుకొని తల్లిదండ్రును గురువులను గౌరవించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, ఉపాధ్యక్షుడు మల్యాల భద్రయ్య, కైలాస ప్రశాంత్ కాశీనాథ్,వాసవి క్లబ్ సభ్యులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18వ తేదీన పాత వాహనాలు వస్తువుల వేలం



**–జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్...**

**ఇల్లంతకుంట జనవరి: 13 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో స్వాధీనం చేసుకున్నా వాహనాలు,వివిధ ప్రాంతాలలో రోడ్లపై వదిలేవేయబడిన-గుర్తుతెలియని వాహనాలను,మరియు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని సర్వీస్ లో లేని పలు వస్తువులు ఈనెల జనవరి తేదీ 18-01-2025 రోజున ఉదయం సమయం 10:00 గంటలకు జిల్లా పరిధిలోని తాడూర్ లో గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో వేలం వేయనున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఉన్న 54 వాహనాలను సంబంధిత యజమానులు తీసుకెళ్లాలని తీసుకోకపోతే వేలం వేస్తామని గతంలో జులై నెలలో పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగిందని ఆరు నెలలు గడిచినా వాహనాలను తీసుకెళ్లేందుకు రాకపోవడంతో మొత్తం వివిధ రకాల 54 వాహనాలలో 53 వాహనాలు స్క్రాప్ దశలో మరియు 01 వాహనం కండిషన్ దశలో ఉన్నాయని ఈవాహనాలను మరియు వివిధ పోలీస్ స్టేషన్లలో సర్వీస్ లో లేని పలు వస్తువులను తాడూర్ లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఈనెల తేదీ 18 వతేదీ రోజున వేలం వేయనున్నట్లు ప్రకటించారు.వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గల కొనుగోలు దారులు ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో సహా హాజరు కావాలని వేలం పాటలో పాల్గనే వారు ఇతర వివరాల కోసం ఫోన్ నంబర్స్ ఆర్.ఐ (ఎంటిఓ):091 87126 56428,సంప్రదించాలన్నారు.

## త్వరలో జమ్మికుంటలో మెగా జాబ్ మేళా..



**– నిరుద్యోగ యువత భవిష్యత్తుకు బంగారు బాట వేసే దిశగా సబ్బని వెంకట్ అడుగులు..**

**జమ్మికుంట జనవరి 13 ( మన వార్త ప్రతినిధి):**

వేల మందికి పలు ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించే యోచనలో సబ్బని వెంకట్!

డిగ్రీ కనీస విద్యార్హతతో , మార్చిలో జమ్మికుంట పట్టణ కేంద్రంగా మెగా జాబ్ మేళా

సబ్బని వెంకట్ ఆధ్వర్యంలో హుజురాబాద్ కి ప్రాముఖ్యాన్నిస్తూ, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని వేల మంది నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మార్చి నెలలో జమ్మికుంట పట్టణ కేంద్రంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తారని సబ్బని వెంకట్ వ్యక్తిగత సహాయకులు అర్జున్ మేడుదల, అరవింద్ అక్కేపల్లి తెలిపారు. నియోజక వర్గాల్లో ఉన్న యువత అవకాశాల కోసం వెంకట్ ని సంప్రదిస్తున్న సందర్భంగా, ఇటీవల ఐటీ కంపెనీలు,బ్యాంకులు,ఎలక్ట్రికల్ ఇండస్ట్రీస్,హాస్పిటల్స్ , మాల్స్ తదితర రంగాలలోని ప్రముఖ కంపెనీ ప్రతినిధులతో సమావేశం జరిపినట్లు,వారు కూడా సానుకూలంగా స్పందించి, మార్చి నెలలో జాబ్ మేళా జరపడానికి సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు.

## దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ గెలవు..



**జమ్మికుంట, జనవరి 13( మన వార్త ప్రతినిధి):**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన దాడిని ఖండిస్తున్నట్లు,పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి చిల్లర పనులు ఏరోజు చేయలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. పార్టీ ఫిరాయింపులపై గగ్గోలు పెట్టే ఎమ్మెల్యే తను ఏ పార్టీ నుంచి ఫిరాయించి బిఆర్ఎస్ లో చేరాడో తెలుసుకోవాలని సూచించారు.సంవత్సరం గడుస్తున్నా కౌశిక్ రెడ్డికి అధికారం మదం ఇంకా తగ్గలేదని దమ్ముంటే హుజురాబాద్ లో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు.ఈ సవాల్ స్వీకరించి ఎమ్మెల్సీగా,విప్ గా ఉన్న సమయంలో హుజురాబాద్ అభివృద్ధికి ఏం చేశారో,గడిచిన సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించి ఎన్నికలకు పోదామని తెలిపారు.ఎమ్మెల్యే పదవి పరువు తీస్తున్నాడని,చనిపోతా అంటే సానుభూతి తో ఓట్లు వేసిన హుజురాబాద్ ప్రజల పరువు తీస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో హుజురాబాద్ నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈ ప్రాంత పరువు నిలబెట్టేలా వ్యవహరించారే తప్ప ఇలాంటి చిల్లర పనులు చేసి హుజురాబాద్ పరువు తీయలేదని అన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రజా సమస్యల వినిపించాల్సిన కౌశిక్ రెడ్డి అధికారులతో,నాయకులతో గొడవలు పెట్టుకుని హుజురాబాద్ కు రావాల్సిన నిధులను కూడా రాకుండా చేస్తున్నాడని ఇలాంటి చర్యలు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం సమర్థిస్తుందా అని ప్రశ్నించారు.హుజరాబాద్ లో గతంలో చెప్పినట్టుగా చివరి ఆయకట్టు వరకు తాము సాగునీరు అందిస్తామని దానికి కట్టుబడి ఉన్నామని ఇటీవలే కౌశిక్ రెడ్డి సొంత మండలమైన వీణవంక ప్రజలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించామని గుర్తు చేశారు.ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సోషల్ మీడియాలో హైప్ ఆవ్వడానికి కౌశిక్ రెడ్డి చేస్తున్న చిల్లర ప్రయత్నాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని,కౌశిక్ రెడ్డి కేటీఆర్,హరీష్ రావు కు డ్రైవరు వా లేక హుజురాబాద్ ప్రాంత ఎమ్మెల్యే వా అని ప్రశ్నించారు.కేటీఆర్,హరీష్ రావు ఇప్పటికైనా స్పందించి మతి భ్రమించి ప్రవర్తిస్తున్న కౌశిక్ రెడ్డిని ఏదైనా మెంటల్ హాస్పిటల్ లో చేర్పించాలని కోరారు.బేషరతుగా తక్షణమే ఎమ్మెల్యే సంజయ్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## కౌశిక్ రెడ్డి పై హుజురాబాద్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు..




**హుజురాబాద్,జనవరి 13( మన వార్త ప్రతినిధి):**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు హేయమైన చర్య అని హుజురాబాద్ కాంగ్రెస్ శ్రేణులు అన్నారు. ఈ మేరకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో కౌశిక్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రులు,ఎమ్మెల్యేల పట్ల కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు,వాడిన పదజాలం సరిగా లేదని ప్రజా సమస్యల పట్ల నిర్వహిస్తున్న సభలో గందరగోళం సృష్టించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందకుండా చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.చట్టప్రకారం అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుపతి,మండల అధ్యక్షుడు కిరణ్,హనుమాన్ దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్,మహిళా అధ్యక్షురాలు పుష్పలత,మండల అధ్యక్షురాలు లావణ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి,డైరెక్టర్ కిరణ్ రెడ్డి,సదానందం,తిరుపతి,బాబు,నరేష్ మైనారిటీ సెల్ టౌన్ అధ్యక్షుడు అఫ్సర్,సీనియర్ నాయకులు బాబు,నరేష్,కిరణ్ రెడ్డి,పోషయ్య, నరసింహ రెడ్డి,చాంద్ పాషా, ఖాలిద్, ఉప్పు శ్రీను,అలీం మల్లిక,అనిల్,వినోద్, సాంబయ్య,ఐలయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు

## గురుకులాలలో ప్రవేశాల గోడపాత్రికలు ఆవిష్కరణ..




**జమ్మికుంట, జనవరి 13( మన వార్త ప్రతినిధి):**

గురుకులాలలో ప్రవేశాల గోడపత్రికలను పట్టణ సీఐ ఆవిష్కరణ.సాంఘిక సంక్షేమ గురుకులలో ప్రవేశాలను కోరుతూ గురుకుల సొసైటీ రూపొందించిన గోడ పత్రికలను గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ లచ్చయ్య ఆధ్వర్యంలో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పట్టణ సిఐ వరంగంటి రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గురుకులాలను బలోపేతం చేయడానికి. ప్రభుత్వం కృషిచేస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందింస్తూ అన్ని సౌకర్యాలు కల్పిస్తుందనితెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల, కళాశాలల ప్రిన్సిపాల్ లచయ్య,ఇందిరా లు మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ కు ఫిబ్రవరి 01 అని జనన,కుల, ఆదాయ, ఆధార్ ధ్రువపత్రలతో పాటు పాస్ ఫోటో తో ఏదైనా గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది నవీన్,సరిత,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి సంబరాలను జరుపుకోవాలి




**–ఇల్లంతకుంట మండల ప్రజలకు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ సూచన...**

**ఇల్లంతకుంట,జనవరి 13 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

ఇల్లంతకుంట మండలంలోని జంగంరెడ్డిపల్లె గ్రామంలో రామలింగేశ్వర స్వామి జాతర మూడు రోజుల పాటు కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగే జాతరను ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ పండుగ జరుపుకోవాలని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అన్నారు.పండుగ నేపథ్యంలో విద్యా సంస్థలకు వరుస సెలవులు ఇచ్చిన నేపథ్యంలో ఇంట్లోని పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా పిల్లలు ఎక్కడికి వెళ్లరాదని,ఎవరు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.అలాగే తల్లిదండ్రులు మైనర్ బాలురకు వాహనాలు ఇవ్వవద్దని ఎవరైనా అలా చేస్తే తల్లిదండ్రులతో పాటు వాహన యాజమానులపై సైతం చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడపరాదని,పండగ ముగిసే వరకు ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు.పండగ పూట వేరే గ్రామాలకు,పట్టణాలకు వెళ్ళే వారు దొంగతనాలను నివారించడంలో భాగంగా ఇంటికి పకడ్బందీగా తాళాలు వేసి వెళ్ళాలని,వీలైతే సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని అన్నారు.ఇల్లంతకుంట మండలంలో ఎక్కడ ఎలాంటి ప్రమాదకర సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే డయల్ 100కి ఫోన్ చేయాలని లేదంటే సమీపంలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని అన్నారు.ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకొని ప్రజలందరూ బాగుండాలన్నదే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఇల్లంతకుంట మండల ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## జమ్మికుంటలోఘనంగా శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కల్యాణ మహోత్సవం



**జమ్మికుంట, జనవరి13 (మనవార్త )**

జమ్మికుంట శ్రీ భగవద్గీత జ్ఞాన మందిరంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ గోదా రంగనాథ స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ కమిటీ వారు,ఆలయ ప్రధాన అర్చకులు మరిగంటి సంతోష్ ఆచారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవాన్ని చూసి తరించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరాలి రావడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పురం వైకుంఠం,గర్రెపెల్లి సతీష్, కుమార్ చిదురాల శ్రీనివాస్, పత్తి జనార్ధన్ రెడ్డి, వ్యాంసాని రాజశేఖర్, కంభంపాటి శివశంకర్,తంగళ్ళపల్లి రాజభాస్కర్, యంసాని సమ్మయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.